# కాలేజీ స్టూడెంటు

రచన :
ము. కృష్ణమూర్తిపట్నాయక్, బి.ఎ.

వెంకట్రావు ఒక భావకవి. అప్పుడప్పుడూ గేయాలు రాస్తూ ఉంటాడు ముఖ్యంగాఒక 'ప్రేయసి' తటస్థపడితే అతని కలానికి అడ్డు ఉండదు, ఆ రోజు లాడ్జికి వెళ్లేసరికి ఏదో గీతాలాపన వినబడుతోంది. తలుపు దగ్గిర నిలుచుని సందునుంచి లోపలికి చూశాను. భావకవిగారు కూచుని అర్థనిమీలిత నేత్రాల్తోరాస్తూ గీతాలాపన చేస్తూన్నారు.

"మగువ ఒకపరి నవ్వ
మల్లెమొగ్గలు దొర్ల
మగువ ఒకపరి చూడ
కలువ కన్నెలు నవ్వ
మగువ ఒకపరి నిలువ
మెఱపు తీగెలు మెఱయు
మధుర స్వప్నమున దేల్చు
మధుమతి దేవియా
శిరీషకుసుమాంగి
స్వాగతము! సుస్వాగతము!!"

"బలేబలే! వన్సుమోర్!" అని చప్పట్లు చరిచి తలుపు తోసుకుని లోపలికి వెళ్లాను. నన్నుచూసి కొంచెం కంగారుపడినా చనవు వల్ల తరవాత నవ్వేశాడు.

"ఎవర్రా ఆ సుమాంగి"

"పువ్వువంటి అవయవములు గలది?

"అది సరేగాని ఎవరా పుణ్యాత్మురాలు?'

"నా స్వర్ణ...కాదు, స్వప్నసుందరి!"

"ఎక్కడ తటస్థ పడింది?

"ఎక్కడోలే!"

"స్పుత్నిక్‌లోనా?"

"స్పుత్నిక్ గిత్నిక్ నై జాంతా," పార్కులో.

"మొన్న ఆదివారంనాడు అదేపనిగా చూస్తూంటివి అదా?"

"ఎగ్జాట్లీ!"

"హరి భగవాన్ చంపేశావు! జాగ్రత్తగా మసలుకోరా నాయనా పుణ్యముంటుంది."

"ఏమిటయిందిరా?"

"ఇంకా ఏంకావాలి? అవవలసింది అవుతుంది. తప్పదు, పరీక్షలొచ్చేస్తూన్నాయి చదువుకోరా బాబూ అంటే వింటావా? ఈవేషంలో పడినవాడికి ఏమిటవుతుంది?"

"పెళ్లవుతుందిరా పిరికి!'

"నీకు నిజంగా పెళ్లవుతుందిరా ఎంకటీ ఎందుకీ పిచ్చివేషాలు? చక్కగా కూచుని చదువుకో, బాగుపడతావ్!"

"ఏడ్చాయి చదువుట్రా! దమ్మిడికి పనికిరాని చదువులు! మనిషిని అనవసరంగా చంపుకు తింటాయి తప్ప బాగుచేస్తాయా? నువ్వు గ్రాడ్యుయేటయి ఏం పొడిచేస్తావ్?" 'చిత్తం స్వామీ!' అనే గుమస్తాగిరులూ, లేదా, "చిలుక పలుకులు" పలికే పల్లెటూరి పంతులు పనులూతప్ప ఏంచేస్తావ్? మనయూనివర్శిటీలు ఇలాంటి విద్యమనకు ఇచ్చినంతవరకూ మనకూ మనదేశానికీ బాగుపడే అవకాశంలేదు."

"చాలించరా లెక్చరు, మొదట పరీక్ష పాసయే మార్గం చూడు."

"ఉందిగా రాజబాట! ఇంపార్టెంట్ క్వొశ్చెన్లు నోట్సు సహాయంతో బట్టీ పట్టడం, తరవాత పరీక్షలో కుస్తీపట్టి చిత్తుచేయడం...

"కాదు, చిత్తుకావడం!"

"చిత్తుకావడం అంటూ ఉండదోయ్ కిష్టి! ఇప్పటి పరీక్షలతంతే అంత! ఎంతమంది గ్రాడ్యుయేట్లకి నాలెడ్జి ఉందోయ్?"

"నీకుందిగా నాలేడ్జి! ఇక్కడ నాలెడ్జబుల్‌గా ప్రవర్తించరా."

"ఏమిట్రా నీభయం?"

"భయమని మెల్లిగా అడుగుతావా బాబూ జాగ్రత్తగా మసలుకోరా నాయనా!"

"నేను కాలేజీ స్టూడెంటునని మర్చిపోకురా!"

"అతను సబ్ఇన్‌స్పెక్టరు సీతారామయ్యని మర్చిపోకురా!"

"ఎవరా సీతారామయ్య?'

"తమస్వప్నసుందరి తండ్రిగారురా!"

"అయితే?"

"నీకింకా తెలీదా సంగతి చిట్టీ! అప్పుడే నీలాంటి అరడజనుమందికి అతనుపిచ్చి కుదిర్చాడురా! నీసంగతి ఆపిల్ల, తండ్రికి చెప్పిందనీ, అతను ఇవాళే నీ సంగతి కనుక్కుంటాననీ అన్నాడు. నిన్నను ఈ ప్రాంతానికి ఇద్దరు పోలీసులతో అతనువచ్చి నీ ఉనికి కనుక్కున్నాడు. ఇవాళ వస్తాడ్రు. బాబూ! ఎందుకురా ఇందులో దూరావు? నీ వల్ల నాక్కూడా ప్రమాదం రాబోతోంది. ఏం చేసేదీ?"

వెంకటరావు కొంచెంసేపు ఊరుకుని, 'నీకెవరు చెప్పార్రా?' అన్నాడు.

'వాళ్ల వీధిలోని మూర్తిగారు! ప్రాణస్నేహితడనని జరిగిన సంగతి నీతో చెప్పేశాను. ఇకనీ ఇష్టం.'

అంతలో కిటికీలోంచి వల్లంత దూరంలో మూడు ఎఱ్ఱటోపీలు కనబడ్డాయి. మధ్యను ఒక బలిష్ఠుడూ పొడగరీ, అతని ఇరుపక్కలా ఇద్దరు ఇంచుమించు అంత బలిష్ఠులే ఉన్నారు. వాళ్లు ఏదో మాట్లాడుకుంటూ మాగదివైపే వస్తున్నారు. మధ్యనున్న పొడగటి సబ్ఇన్‌స్పెక్టరు లాఠీతో మాగదివైపే చూపుతూ పక్కనున్న పోలీసులకి ఏదో చెప్తున్నాడు.

For FIRE, MOTOR, MARINE, ACCIDENT
FIDELITY GUARANTEE & EMPLOYERS, LIABILITY
INSURANCES

*CONSULT:—*

**United India Fire & General Insurance Co,, Ltd.,**

"BOMBAY LIFE BUILDINGS"

**No. 9, BROADWAY :: MADRAS-1.**

*BRANCHES*: **Throughout India & Far East**

'చూశావా నాయనా! ఖర్మ!'

వెంకటరావు విస్తుపోయి కొంచెం బెదురుగా చూశాడు. నిజానికి సబ్ ఇన్‌స్పెక్టరు సీతారామయ్య చాలా ఘటికుడు. అతనంటే అందరికీ హడలు. తనకుమార్తెకి ప్రేమలేఖలు రాసిన వాడిని విడిచిపెడతాడా? క్రమంగా ఆముగ్గురూ మాగది సమీపానికి వస్తున్నారు. అలా వచ్చి మాగదికి కొంచెం దూరంలో నిలుచుని,

'అదిగో, ఆమేడమీద గదిలోనే ఉంటూన్నాడోయ్!' అని సబ్ఇన్‌స్పెక్టరు లాఠీతో మాగదివైపు చూపుతూ కాంపవుండులో జొరబడ్డాడు.

ఇకచూసుకోండి మావాడి సంగతి! నిలువునా వణికిపోయాడు. ఏమిటిమార్గం? అని బిక్కమొగంతో నావైపు ఒకమారుచూసి వెనక మెట్లగుండా పరుగుతీశాడు. నేనాగదిలో చిక్కిపోయాను!

ఆ ముగ్గురూ సరాసరి నాదగ్గిర కొచ్చి, ''హలో డియర్ కృష్ణ! గుడ్ ఈవినింగ్. హౌ ఆర్ యు?' అన్నాడు.

'గుడ్ ఈవినింగ్ డియర్ సబ్ ఇన్‌స్పెక్టర్! ఈవినింగ్‌టుయు సర్. కమ్‌ఇన్ టేక్ యువర్ సీట్స్!' అన్నానునేను. ముగ్గురూవచ్చి కూచున్నారు.

'ఇవాళ చాలా బాగా ఆడావోయ్ నాటకం!' అన్నాడు సబ్ ఇన్‌స్పెక్టరు టోపీతీసి టేబిలుమీద పెడుతూ.

'సరేగాని, ఇందాక ఆ పారిపోయిన స్టూడెంటు ఎవరోయ్ దొంగలా హడలిపోయి పారిపోయి నట్టుంది మమ్మల్నిచూసి!' అన్నాడు సబ్ ఇన్‌స్పెక్టరు.

'వాడా! నాస్నేహితుడోయ్! మాఊరి నుంచి నాస్నేహితులు ఇవాళ వస్తారని చెప్పాను. ఇంతటిఫినూ, కాఫీ చప్పున తీసుకు రమ్మని పంపాను. కాస్త ఓపికపట్టండోయ్!' అన్నాను నేను.

ఆ ముగ్గురూ పాపం చాలాసేపు టిఫిను వస్తుందని చూశారు, కాని, ఎంతకీ మావాడు రాలేదు!

'వాడు ఒట్టి ఫోకరీ ఓయ్! ఏ అమ్మాయో తటస్థపడితే వెనకపడి ఉంటాడు? ఫూల్!' అన్నాను నేను.

'పోనీలేవోయ్ మేం వెళ్లొస్తాం.' అని చెరోగ్లాసుడు నీళ్లుతాగి వెళ్లిపోయారు.

'బ్రతుకు జీవుడా! రెండు రూపాయలు మిగిలాయి!' అనుకుని గట్టిగా జేబులోని పర్సును అదుముకున్నాను!

